ప్రత్యేక పూజల్లో పువ్వాడ, వద్దిరాజు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం, మార్చి 16 : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో వేర్వేరుగా విస్తృతంగా పర్యటించారు. ఖమ్మం నగరంలోని 10వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్తా(అయ్యప్ప స్వామి) ఆలయంలో అయ్యప్పస్వామి విఘ్నేశ్వరస్వామి, నాగరాజస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, మాలికాపురతమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం, పదునెట్టాంబడి ప్రాణప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు గోత్ర నామాలతో వేద ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా పువ్వాడ మధురానగర్‌లోని శ్రీసాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పలువురి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

జోహార్‌లాల్ మృతికి ప్రముఖుల నివాళి

నివాళి అర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు

రఘునాథపాలెం, మార్చి 16 : వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ సోదరుడు, ఏసీపీ బానోతు జోహార్‌లాల్‌కు ఆదివారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. ఆయన స్వగ్రామం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో జరిగిన సంతాప సభకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ హాజరై జోహార్‌లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్, తాతా వెంకటేశ్వర్లు, మాటేటి కిరణ్, అబ్బాస్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, చిన్నా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముదిగొండ, మార్చి 16: ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం పరామర్శించారు. హరిప్రసాద్ సతీమణి నాగమణి ఇటీవల మృతిచెందారు. మేడేపల్లిలోని హరిప్రసాద్ నివాసానికి వచ్చిన రవిచంద్ర నాగమణి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తరువాత కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. రవిచంద్ర వెంట మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, పోట్ల ప్రసాద్, శంకర్ ఉన్నారు.

వైద్యశిబిరం విజయవంతం

వైరాటౌన్, మార్చి 16: బోడపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వెంకటేశ్వరరావు, పాసంగులపాటి చలపతిరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

మంచినీళ్లలో విషప్రయోగం

వాటర్ బాటిల్లో పురుగుమందు కలిపిన నీరు పోసిన పొరుగు రైతు

అవి తాగి అపస్మారక స్థితిలోకి బాధితుడు.. చికిత్స పొందుతూ మృతి

తిరుమలాయపాలెంలో నెల క్రితం ఘటన.. నిందితుడిపై హత్య కేసు

రామోజీ (ఫైల్)

తిరుమలాయపాలెం, మార్చి 16: మంచినీళ్లలో విష ప్రయోగం జరిగి ఓ రైతు మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. నెల రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన.. శనివారం రాత్రి బాధితుడు మరణించడంతో వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం సోలీపురం పంచాయతీ శివారు పీక్యాతండాకు చెందిన బానోత్ రామోజీ (59), బానోత్ రవి సమీప బంధువులు. ఇద్దరికీ సొంత భూములు లేవు. దీంతో ఇద్దరూ కలిసి అదే మండలంలోని కాకరవాయి గ్రామ సమీపంలో పక్కపక్కనే వ్యవసాయ భూమి కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని బానోత్ రామోజీని హత మార్చాలని బానోత్ రవి పథకం రచించాడు. ఇందులో భాగంగా గత నెల (ఫిబ్రవరి) 12న పొలం వద్ద బానోతు రామోజీ తన పొలం వద్ద నిద్రిస్తున్న సమయంలో రవి అక్కడికి వచ్చాడు. రామోజీ తన తల వద్ద పెట్టుకున్న మంచినీళ్ల బాటిల్లో.. పురుగుమందు కలిపిన నీటికి పోశాడు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. రామోజీ నిద్ర లేచాక దాహం వేయడంతో తన మంచినీళ్ల బాటిల్లోని నీళ్లను తాగాడు. వెంటనే అస్వస్థతకు గురయ్యాడు. తరువాత అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఆ విషయాన్ని రామోజీ కుటుంబ సభ్యులు గమనించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఇన్ని రోజులుగా అక్కడ చికిత్సపొందుతున్న బాధిత రైతు.. పరిస్థితి విషమించి శనివారం మరణించాడు. రామోజీ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తొలుత కేసు నమోదు చేసిన పోలీసులు.. తరువాత విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రామోజీ బాటిల్లో పురుగులమందు కలిపిన నీటిని తానే పోసినట్లు నిందితుడు కూడా అంగీకరించారు. ఇంతలో బాధితుడు కూడా మృతిచెందడంతో బానోత్ రవిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి ఖమ్మం కోర్టులో రిమాండ్ చేసినట్లు తిరుమలాయపాలెం ఎస్ఐ కూచుపూడి జగదీశ్ తెలిపారు. కాగా, మృతుడికి నలుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. అయితే, విషప్రయోగం కారణంగా రైతు మృతిచెందడంతో పీక్యాతండాలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆ తండాలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. మృతుడి అంత్యక్రియలను ఆదివారం పూర్తిచేశారు.

గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.తిరుపతిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున సీఐ తిరుపతిరెడ్డి

కారేపల్లి, మార్చి 16: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వార్షికోత్సవ మహాసభ ఆదివారం మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ గ్రామంలోని ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో లేనప్పుడు గ్రామీణ వైద్యులు తోడుగా ఉండి అవసరమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పల్లె వైద్యులు అర్హతకు మించి వైద్యం చేయవద్దని, చిన్నపిల్లలకు వైద్యం చేసే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోట మైసమ్మ దేవాలయ చైర్మన్ పరస పట్టాభి రామారావు, ఎస్సై ఎన్. రాజారామ్, సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, వి వీరాచారి, సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు గండమాల వెంకటేశ్వరరావు, సిలివేరు రమేష్, ఖమ్మం శశి హాస్పిటల్ చైర్మన్ దమ్మాలపాటి శ్రీనివాసరావు, కుండూరి సతీష్, ఊరుకొండ వెంకటేశ్వర్లు, తాత కోటేశ్వరరావు, షేక్ రఫీ, కె.బాబురావు, కొల్లి వెంకటేశ్వరరావు, పి.లక్ష్మణ్, ఎం.వేణు, రంగారావు, ఉపేందర్, పుల్లారావు, చందు, ప్రభాకర్, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, షేక్ సర్దార్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మలు దహనం చేయడం హేయం

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మధిర, మార్చి16: కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వరరెడ్డి, హరీష్‌రావు దిష్టిబొమ్మలను దహనం చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం మధిర బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మధిర కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వరరెడ్డి, హరీష్‌రావు దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం వెనుక అసెంబ్లీలో మీ ప్రభుత్వాన్ని 420 హామీల పైన నిలదీసినందుకే ఇలా చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఇట్టి చర్యలను మానుకొని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవు పలికారు. సమావేశంలో మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీకౌన్సిలర్ యన్నంశెట్టి వెంకటఅప్పారావు, పరిస శ్రీనివాసరావు, అబ్దుల్‌ఖురేష్, లంకెమల్ల నాగేశ్వరరావు, కోలకొండ, చీదిరాల రాంబాబు, వేల్పుల శ్రీనివాసరావు, షేక్ సైదా పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లో విందులో మాజీ ఎమ్మెల్యే సండ్ర

ఇఫ్తార్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, మార్చి 16: ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం ఉపవాసాల అనంతరం ఇచ్చే ఇఫ్తార్ విందులో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. సండ్ర అభిమాని అంబులెన్స్ డ్రైవర్ ఎస్.కే.అజర్ సత్తుపల్లి పట్టణంలోని జమేమసీదులో ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్‌విందుకు సండ్ర వెంకటవీరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ.. కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తున్న ముస్లిం సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అల్లాహ్ దయా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరిపైన ఉండాలని దువా చేశారు. ఎస్.కే.అజార్, మసీదు సదరు నాయబ్‌రసూల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రఫీ, మాజీ కౌన్సిలర్లు చాంద్‌పాషా, ఆయూబ్‌పాషా, న్యాయవాది పాషా పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

పెనుబల్లి, మార్చి16: మండలంలోని అడవిమల్లెల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఉమామహేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, మోహన్‌రావు, శేఖర్‌రావు, అశోక్, మురళీ, గోపాలరావు, బీఆర్‌ఎస గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మధిర(చింతకాని), మార్చి 16: మండలంలోని కొదుమూరు పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకే పాఠశాలలో చదువుకొని విద్యావంతులై పలు రంగాల్లో స్థిరపడిన వారంతా ఆదివారం ఒకేచోట కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాచబంటి రమేష్, ఉపేందర్, అచ్చారావు, శ్రీను, తిరుపయ్య, శ్రీదేవి, సురాంబా, నిర్మల, భవానీ, ఉషారాణి, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

మేరమ్మకు నివాళి

మేరమ్మకు నివాళి అర్పిస్తున్న చంద్రావతి

వైరాటౌన్, మార్చి 16: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు కంచర్ల చందు, నాగేశ్వరరావు తల్లి మేరమ్మ ఇటీవల మృతిచెందింది. ఆదివారం జరిగిన దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి హాజరయ్యారు. ముందుగా మేరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారు. మండడపు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

సత్తుపల్లిటౌన్, మార్చి 16: ఎంఆర్‌పీఎస్ డిమాండ్లకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు గొల్లమందల ముత్తారావు, గోళ్లమూడి శ్రీనివాసరావు, తడికమళ్ల దేవదాసు, పరిగడపు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వం వాటికి సంబంధించిన నియామక ఉత్తర్వులను వర్గీకరణ పంచాయతీ తేలే వరకు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. గంధం రాఘవ, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, గద్దల దేవన్న, గంధం రాములు, తగరం మేరి, వంగూరి సుగుణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను సత్వరమే అమలు చేయాలి

కారేపల్లి, మార్చి 16: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కారేపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి ఏడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆదెర్ల రాములు దీక్షలు చేపట్టిన వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్ల ఫలాలు జనాభా ధమాషా ప్రకారం దక్కకపోవడంతో, రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీ కులాలన్నిటికీ అందేలా న్యాయం జరగాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలైన నాలుగు సంవత్సరాల్లో 23 వేల ఉద్యోగాలు మాదిగ, మాదిగ ఉపకులాలకు దక్కాయన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అని చెప్పిన వెంటనే ఉమ్మడి రిజర్వేషన్ చట్టాన్ని రద్దు చేసి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలుకోకి తీసుకురావాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆదిర్ల శంకర్, అదాల వీరయ్య, ఎలగాడి ఉపేందర్, ఆదరణ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి పాడే మోసిన మాజీ ఎంపీ

ఎర్రుపాలెం, మార్చి 16: ఎర్రుపాలెం మండల కేంద్రానికి చెందిన బాల్యమిత్రుడు జానకి వెంకటశివ గుండెపోటుతో మృతిచెందగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ బాల్యమిత్రుడి ఆదివారం పాడె మోశారు. శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన జానకీ వెంకటశివ కూరగాయల వ్యాపారి. గురుకుల పాఠశాల(వెజిటేబుల్ మీట్ కాంట్రాక్టర్)గా పని చేస్తున్నారు. ఆ మృత్యువార్త ఫోన్‌లో తెలుసుకున్న బాపట్ల మాజీ ఎంపీ సురేష్ ఆదివారం మిత్రుడి ఇంటికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు.

గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కవిత

కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 16: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాల ర్పించిన పొట్టి శ్రీరాములు, జాతి పిత మహాత్మాగాంధీ విగ్రహాలను నేలకొండపల్లిలో ఆదివారం ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ కవిత, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. పేద మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం బాధ్యులు కొత్తా వెంకటేశ్వరరావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హన్మంతరావు, డాక్టర్ నాగమణి, యర్రా నాగేశ్వరరావు, మాటూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మధిర, మార్చి 16: మధిర పట్టణంలోని వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కురువెళ్ల కృష్ణ మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని పేరు మార్చుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని ముక్తకంఠంతో ఖండించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాళ్ల నివాసరావు, ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు, చారుగుండ్ల నరసింహమూర్తి, మాధవరపు నాగేశ్వరరావు, పల్లపోతుల ప్రసాదరావు, వేములపల్లి మల్లికార్జునరావు, యాసాల రాము, చేడే రామకోటేశ్వరరావు, నేరేళ్ల శ్రీనివాసరావు, గుండెల ముత్తయ్య, జల్లా రాధాకృష్ణ, నంబూరి మురళీ, దాచేపల్లి రాము, నరసింహారావు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొ **ఈసం మంగ** W/o: **రమేష్, వయస్సు:** 38సం||లు, **నివాసం:** ఇ.నెం. 3-18, గంగుల నాచారం, నాచారం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, గంగులనాచారం గ్రామపంచాయితీలో చేరిన నాచారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణము : 410.00 చ||గ|| ఇందుకు సరియగు 342-80 చ||మీ|| లు, అందు గల ఇంటినెంబరు : 3-102 గా గల గృహము యొక్క ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యం : 322.00 చ||అ|| గృహము యొక్క ఎసిసి నిర్మాణ వైశాల్యము 506.00 చ||అ||, **డాక్యుమెంట్ నెం. 1721/2024,** అట్టి గృహము యొక్క వయసు : 10 సం||లు, వార్షిక అద్దె :24,000/- అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు నీటి పంపు యుక్తముగా గల గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : మల్కమ్ వెంకటాద్రి గారి స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీరోడ్డు,**ఉత్తరము** : తొలెం నరసింహారావు గారి గృహము, **దక్షిణము** : ఈసం మంగ గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొ **ఊకే రామకృష్ణ** S/o: **వెంకటప్పయ్య, వయస్సు:** 46సం||లు, **నివాసం:** ఇ.నెం. 2-55, మర్సకుంట గ్రామం, రాయమాదారం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, సూర్యతండా గ్రామపంచాయితీలో చేరిన రాయమాదారం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణము : 233.33 చ||గ|| ఇందుకు సరియగు 195.08 చ||మీ|| లు, అందు గల ఇంటినెంబరు : 2-55/2, అసెస్మెంట్ నెం. 284 గా గల గృహము యొక్క ఆర్‌సిసి బిల్డింగ్ మరియు లెట్రిన్ బాత్‌రూమ్ యొక్క నిర్మాణ వైశాల్యం : 390.00చ||అ|| మరియు ఎసిసి నిర్మాణ వైశాల్యము 135.00 చ||అ||, **డాక్యుమెంట్ నెం. 2170/2024,** అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ.8,000/- లు గృహము యొక్క వయసు : 10 సం||లు అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు :**తూర్పు** : అల్లం నారాయణ గారి గృహము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరము** : ఊకే పద్మ గారి గృహము, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీఆర్‌ఎస్ నాయకులు నివాళి

పెనుబల్లి, మార్చి16: కల్లూరు మండల పరిధిలోని వచ్యానాయక్ తండా గ్రామానికి చెందిన ధరావత్ రాములు ఆదివారం ఉదయం గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాములుకు భార్య బేబి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు నేపాల్(కృష్ణ), రాములు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనుబల్లి, మార్చి 16: కల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరులోని ఖమ్మం వెళ్లే మార్గం ఎడమ వైపు చేపల మార్కెట్ నుంచి హిమాలయ రెస్టారెంట్ వరకు, మధిర రోడ్డులో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

అత్త, భర్తపై కేసు నమోదు

బోనకల్లు, మార్చి 16: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో షేక్ జానీబేగం శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లిదండ్రులు సేక్ బాషా, రజియాసుల్తానాబేగం కుటుంబసభ్యులతో కలిసి మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న తన కూతురు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. తన కూతురు మృతికి కారణమైన భర్త షేక్ మస్తాన్, అత్త మహబూబ్‌బీలే కారణమని ఆరోపించారు. తమ కూతుర్ని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు గురి చేయడం వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. మధిరలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులు వారి స్వగ్రామమైన ఆగ్రహారం తీసుకెళ్లి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

కారేపల్లి, మార్చి 16: నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో వేతనాలు పెరగాల్సి ఉండగా జీవో 64తో డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని, పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీ వేజ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి బానోత్ శ్రీనివాస్, అధ్యక్షులు బొమ్మల అనంత రాములు ఆదివారం కారేపల్లిలో జరిగిన హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ సమావేశంలో మాట్లాడారు. డిమాండ్ల సాధనకై సోమవారం చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధారావత్ మత్య, బానోత్ నంద్యా, పొడుగు కృష్ణ, బోడ సారంగిని, బానోత్ రంగ్యా, బాదావత్ వీరు, మాలోత్ సూర్య ఉన్నారు.

మంత్రి పొంగులేటికి వినతిపత్రం

ఖమ్మం మార్చి 16 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి ముస్లిం నాయకులు ఆదివారం వినతి పత్రం అందించారు. ఖమ్మంరూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ముస్లింలు పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆయన్ని కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ఎర్రుపాలెం, మార్చి16: మండల పరిధిలోని కాచవరం గ్రామ శివారులో ఆదివారం మొక్కజొన్న తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు ఎస్సై పి.వెంకటేష్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న ఏడుగురిలో ఆరుగురిని పట్టుకున్నామని, ఒకరు పరారీలో ఉన్నారని, వారిపై కేసు నమోదు చేసి, రూ.3 వేలు నగదు, నాలుగు బైకులు, 5 సెల్ ఫోన్లు సీజ్ చేశామని తెలిపారు.

ముగిసిన ఏకలవ్య మోడల్ స్కూల్ పరీక్ష

రఘునాథపాలెం, మార్చి16 : ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలల్లో 6వ తరగతి సీట్ల భర్తీ కోసం ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలోని కేసీఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న గాయత్రీ భవనంలోని గిరిజన ప్రతిభా పాఠశాలలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. మొత్తం 505 మంది విద్యార్థులకు 472మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. పరీక్ష పరిశీలకుడిగా వీర్యానాయక్ వ్యవహరించారు.

ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పాలేరు పాత కాలువకు నీటి నిలిపివేత

కూసుమంచి, మార్చి 16: మండలంలోని పాలేరు రిజర్వాయర్ పరిధిలోగల పాత కాలువకు అధికారులు ఆదివారం నీటిని నిలిపివేశారు. వారం రోజుల తర్వాత నీటిని వదులుతారు. పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ నుంచి 4,834 క్యూసెక్కుల నీరు చేరుతున్నది. పాలేరు నుంచి 4,334 క్యూసెక్కుల నీటిని (మిషన్ భగీరథకు 135 క్యూసెక్కులు, భక్త రామదాసు ప్రాజెక్టుకు 275 క్యూసెక్కులు) వదులుతున్నారు. ఇన్‌ఫ్లో 4,834 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 4,744 క్యూసెక్కులు ఉంది. దీంతో పాలేరు నీటి మట్టం ప్రస్తుతం 17.10 అడుగుల వద్ద నిలకడగా ఉంది.

ప్లాట్ ఆక్రమణదారులపై కేసు

ఖమ్మం రూరల్, మార్చి 16: ప్లాట్ ఆక్రమణదారులపై కేసు నమోదైంది. ఏదులాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 215లో గల వెంచర్‌లో మెట్టు అరుణకు 363 గజాల ప్లాట్ ఉంది. దీనిని కొందరు ఆక్రమిస్తున్నారన్న సమాచారంతో ఆమె ఆదివారం తన కుటుంబీకులతో కలిసి అక్కడకు వెళ్లారు. అప్పటికే ఆ ప్లాట్ చదును చేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసి ఉంది. తన ప్లాట్‌ను అదే గ్రామానికి చెందిన ఏపూరి శ్రీహరి, ఏపూరి శివ ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని తెలుసుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న వారిద్దరినీ ఆమె ప్రశ్నించారు. ఆ ప్లాట్ తమదేనంటూ ఆమెను బెదిరించేందుకు వారు ప్రయత్నించారు. అరుణ ఫిర్యాదుతో శ్రీహరి, శివ అలియాస్ ప్రతాప్‌తోపాటు వారికి సహకరించిన వి.భుజంగరావుపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సత్యఅభయాంజనేయస్వామి వార్షికోత్సవం

వేంసూరు, మార్చి16: మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో ఉన్న సత్యఅభయాంజనేయస్వామి వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 18, 19 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు కలకొడిమ లక్ష్మీనారాయణ, తొగరచెడు కృష్ణమూర్తి, బండి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

ఖమ్మం అర్బన్, మార్చి 16 : జిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బోధన ఫీజులు, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే యూనివర్సిటీ ఏర్పాటుకు జిల్లా మంత్రులు చొరవ తీసుకుని హామీని నెరవేర్చాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలు నిలిపివేయడం తగదన్నారు. ఎవరి మెప్పు కోసం కేంద్ర ప్రభుత్వం యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రతిపాదనను తీసుకొస్తుందని, ప్రస్తుత గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా సమీకృత గురుకులాలు ఎలా నిర్వహిస్తారన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధు, శివనాయక్, మనోజ్, గోపి, ప్రతాప్, నరేష్ సాయి పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

సత్తుపల్లిటౌన్, మార్చి 16: మండలంలోని గంగారం తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రికను ఆవిష్కరించారు. బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నిమ్మటూరు రామకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైందని, దేశ వ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలన్నారు. దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డును రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కంచి శ్రీనివాసరావు, భవానీ వెంకట్రావు, నాగేశ్వరరావు, మాల్యాద్రి, పుల్లయ్య, ప్రసాద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.